విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బుధవారం 28 ఆగస్టు, 2024. 4 పేజీలు

భూగర్భ డ్రెయిన్ పనులు వేగవంతం: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరంలో భూగర్భ డ్రైన్ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఎల్ &టి కంపెనీ ప్రతినిధులు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పబ్లిక్ హెల్త్ అధికారులతో మంగళవారం కమిషనర్ సూర్య తేజ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నగర వ్యాప్తంగా భూగర్భ డ్రయిను వ్యవస్థ పనులను వేగవంతం చేయాలని, అన్ని గృహాల డ్రెయిను కాలువలను భూగర్భం ద్వారా అనుసంధానం చేసి మురుగు నీటి శుద్ధి కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. భూగర్భ డ్రెన్ పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ. గోపాల్ రెడ్డి, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ. లు సంజయ్, చంద్రయ్య, ఎల్&టి కంపెనీ డిజీఎం దక్షిణామూర్తి ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు విజయవాడలో జరిగే భూబాధితుల
రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నేడు విజయవాడలో జరిగే భూ బాధితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పిలుపు నిచ్చారు. సిపిఐ కార్యాలయంలో భూ బాధితుల సదస్సు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో అధికారం అడ్డు పెట్టుకొని అనేక మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, కార్పొరేటర్లు వివిధ స్థాయిలో ఉన్నటు వంటి వైసిపి నాయకులు పేదల భూములను లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. ఆ విషయాలు బయట పడతాయని చిత్తూరు జిల్లాలో భూములకు సంబంధించిన ఫైళ్ళను కూడా అయితే వేల ఎకరాలు కాజేశారు ఎక్కడ బయట పడుతుంది అని దానికి సంబంధించిన ఫైళ్లను తగల బెట్టేశారు. అదేవిధంగా అగ్రిగోల్డ్ సంబంధించిన భూములు కూడా కాజేసి ఆ ఫైళ్లను కూడా తగలబెట్టారు ఇలా అనేక భూ అక్రమాలు చేశారు వీటన్నింటి పైన ఎవరైతే భూ బాధితులు ఉన్నారు. వారు నేడు విజయవాడలోని దాసరి భవన్కు చేరుకొని తమ సమస్యలు తెలియజేయాలని కోరారు . అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఈ భూ బాధితులకు వాళ్లు భూములు ఇప్పించి తగు న్యాయం చేయాలని అంకయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శానవాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నందిపోగు రమణయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి పరిష్కారానికి కృషి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు: జిల్లాలో పెండింగ్లో వున్న రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఎటువంటి ఆధారాలు లేని ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్కార్డుల మంజూరు, వచ్చేనెల 1వ పింఛన్ల పంపిణీ, ఉపాధిహామీ పనిదినాల పెంపు, పాఠశాలల్లో నాడునేడు అభివృద్ధి పనుల పూర్తి మొదల్కైన అంశాలపై సబ్కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రెవెన్యూలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల మంజూరు, మ్యూటేషన్ ట్రాన్సాక్షన్లపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎటువంటి కారణాలు లేకుండా అప్లికేషన్లు తిరస్కరణ చేయవద్దన్నారు. రీఓపెన్ చేసిన అర్జీలను నిశితంగా పరిశీలించి అవసరమైన సందర్భంలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామాలకు సంబంధించిన సమస్యలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. పంచాయతీల్లో ఓహెచ్ఆర్ ట్యాంకులను శుభ్రపరచడం, జంగిల్ క్లియరెన్స్, చెత్త సేకరణ కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వున్న ఎస్టీలకు బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్కార్డులను ఇప్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఎంపిడివోలకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టు మెంటు ద్వారా ఆధార్కార్డు లేని ఎస్టీల జాబితాలు పంపినట్లు చెప్పారు. ఈ మేరకు నాన్ అవైలబుల్ సర్టిఫికెటు, అఫిడవిట్ తయారుచేసి దరఖాస్తు చేయించాలని, దీని వల్ల ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంది, ఆయా కుటుంబాలు లబ్ది పొందుతాయన్నారు. గత నెల ఎన్టిఆర్ భరోసా పెన్షన్స్ ను ఈ నెల మొదటి తేదినే 95% కు పైగా పంపిణీ చేసినట్లుగానే, వచ్చే సెప్టెంబర్ 1వ తేదీన అదేవిధంగా పంపిణీ చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 31వ తేదీ శనివారం అయినందున, బ్యాంకుల నుంచి నగదు డ్రా చేయుటకు, సచివాలయ సిబ్బంది కి అందజేయుటకు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఉపాధిహామీ పనిదినాలను బాగా పెంచాలని, హౌసింగ్ పథకం లో ఉపాధి హామీని చేపడితే రెండు విధాలుగా లబ్ది చేకూరుతుందన్నారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ పాఠశాలల్లో ఆర్వో వాటర్ ప్లాంటు రిపేర్లకు గురై వున్నాయని, వీటిని వెంటనే రిపేర్లు చేయించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. సరైన మంచినీటి వసతి లేక విద్యార్థినీవిద్యార్థులు అస్వస్థతకు గురైతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కార్తిక్, జడ్పి సిఇవో కన్నమ నాయుడు, డ్వామా పిడి శ్రీనివాసులు, డిఇవో రామారావు, సమగ్రశిక్ష ఎపిసి ఉషారాణి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, హౌసింగ్ పిడి దయాకర్, ఐటిడిఎ పివో పరిమళ పాల్గొన్నారు.

కేసులకు భయపడం: మాజీ మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోవిలేకరుల సమావేశంలోమాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాతూ సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి భారీగా అవినీతికి పాల్పడుతున్నాడు. ఆ విషయాన్ని వారి కూటమిలోని వెంకటాచలం బీజేపి మండలకార్యదర్శి పిల్లిపోగు పెంచలయ్య విలేకరుల సమావేశం నిర్వహించి, సోమిరెడ్డి వల్ల తనకు జరిగిన అన్యాయాన్ని ప్రజలముందు స్పష్టంగా చెప్పాడు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కోసం చంద్రమోహన్రెడ్డి3లక్షల రూపాయలు డిమాండ్చేశాడని బిజెపినేత పెంచలయ్య ఆరోపించాడు.నేను అంత ఇచ్చుకునే ఆర్థిక స్థితి తనకు లేదని,అంత సొమ్ము ఇవ్వాలంటే అవయవాలు, రక్త-మాంసాలు అమ్ముకోవల్సిందేనని చెప్పినా, సోమిరెడ్డి కనికరించలేదని ఆరోపించాడు. ఎన్నికలకు 100కోట్లు ఖర్చైంది కాబట్టి పోస్టుకు 3లక్షలు ఇవ్వాల్సిందేనని తెగేసి చెప్పడంతో, మనస్థాపానికి గురయ్యానని పెంచలయ్య విలేకరులతో తన గోడు చెప్పుకున్నాడు. ఒక దళితుడు ఆవేదన వెలబుచ్చితే, అతని ఆవేదనను పట్టించుకోకుండా, నగదు చేతులుమారాయనని అనడం తన పార్టీ ఎద్దలే నిందలు వేయడం బాధాకరం. తెలుగు దేశం నాయకులు మేము చేయించినట్లు ఆరోపిస్తున్నారు. తెలుగుదేశం పార్టీతోపొత్తులో ఉన్న బిజెపి పార్టీకి మాకు ఏంసంబంధం?. రాష్ట్రంలో టిడిప ి ప్రభుత్వం మా ఫోన్లపై నిఘాపెట్టారు. నేను పెంచలయ్యతోమాట్లాడినట్లు నిరూపిం చగలరా! సోమిరెడ్డి నిజాయితీ పరుడినని నిరూపించు కోవాలి.సోమిరెడ్డి బిజెపి నాయకుడిని బ్రతిమిలాడినా, నిజాయితీ గాజరిగిన విషయంపై గట్టిగా నిలబడ్డాడు. బిజెపి నాయకులుచేత మాట్లాడించిన సోమిరెడ్డి దళితుడైన పెంచలయ్యపై క్రమ శిక్షణ చర్యలు తీసుకునేలా చేశాడు.ఆరోణలపై సోమిరెడ్డి వెంకటాచలం పోలీస్ స్టేషన్లోకే సునమోదు చేయించాడు. ఒకదళిత సోదరుని ఆవేదనను ఫార్వర్డ్చేసినందుకు నాపై 2 గా కేసు పెట్టారు.పోలీసు కేసులకు భయపడము సోమిరెడ్డి అవినీతికి పాల్పడినా, అక్రమాలకు పాల్పడినా మాట్లాడకూడదా.సోమిరెడ్డి పై ఇతరులు చేసిన ఆరోపణలను ఫార్వర్డ్ చేయడం తప్పా!కేసులు పెడతారాఅధికారంలో ఉన్నప్పుడు బెదిరించడం.. అధికారంలో లేనప్పుడు బ్లాక్ మెయిల్ చేయడం సోమిరెడ్డి నైజం. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, అంగన్వాడిపోస్టులు, రేషన్ డీలర్లు,షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలను అమ్ముకున్నాడు. ఇప్పుడు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ఉద్యోగుల బదిలీలకు కూడా డబ్బులు తీసుకుంటున్నారు.ఏ.పి.జెన్కో కుచెందిన యాష్ పాండ్బూడిదకు సంబంధించిన బల్కర్ల ద్వారా నెలకు 16 లక్షల రూపాయలుమామూళ్లుతీసుకుంటున్నాడు. లేఔట్లన్నీ ధ్వంసం చేసిందిని జమాకాదా ఇప్పుడు డబ్బులు తీసుకొనివాటికి అనుమతులు ఇస్తున్నాడు. ఇరిగేషన్పనులను పరిశీలించడం, కాంట్రాక్టర్లను బెదిరించి.మమూళ్లువసూలు చేయడం సోమిరెడ్డికి అలవాటు. ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చేశాడు. ఎస్.ఎన్.జె.డిస్టిలరీస్ నుంచి నేనుమామూళు తీసుకున్నానని సోమిరెడ్డి ఆరోపించాడు దమ్ముంటే నిరూపించాలి అని కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు.

సెప్టెంబర్ 1న తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన

9 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి మహిళల చేత శంకుస్థాపన
టిడిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి: సెప్టెంబర్ 1వ తేదీన కావలి తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డితెలిపారు. మంగళవారం కావలి టిడిపి కార్యాలయంలో కావలి మండల, కావలి పట్టణ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన 9 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేపట్టి తుమ్మలపెంట చేరుకొని రూరల్ మండలంలోని అన్ని గ్రామాల మహిళలను కలుపుకొని శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31నాటికి రోడ్డు పనులు పూర్తి చేసి నూతన సంవత్సర వేడుకలు ఆ రోడ్డు పై చేసుకునేలా చేస్తామని అన్నారు. ఐదేళ్లపాటు అనుభవించిన నరకానికి విముక్తి కలిగిస్తూ, రూరల్ మండలం గ్రామాల్లోని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఆ రోజు ముందుకు వచ్చి పాదయాత్రలో భాగస్వామ్యంలో అవ్వాలని, రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని, ఆరోగ్యం సహకరించని వారు ముందుగా తుమ్మలపెంట చేరుకోవాలని ఆయన కోరారు. పట్టణ వాసులు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మొగిలి కల్లయ్య, పోతుగంటి అలేఖ్య, నాయుడు రాంప్రసాద్, పొన్నగంటి రవీంద్ర, గుర్రం సునీల్ కుమార్, బొట్లగుంట శ్రీహరి నాయుడు తిని వీధి ప్రసాద్, ఉప్పుటూరి బాల గురుస్వామి, కిరణ్, తోట వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, రఫీ, దేవ కుమార్, రూరల్ మండల, పట్టణ నేతలు, జనసేన నాయకులు సమ్మను వెంకట సుబ్బయ్య, పొబ్బా సాయి విఠల్, తదితరులు పాల్గొన్నారు.

భూ బాధితుల సదస్సును

జయప్రదం చేయండి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు : గత ప్రభుత్వ హ యాంలో రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాలు జరిగాయని, రెవెన్యూ అధికారుల చేతివాటం కారణంగా పలువురు భూములను కోల్పోయి గగ్గోలు పెడుతున్నారని, రాజకీయ నాయకుల భూదాహానికి బలైన వారికి సిపిఐ అండగా నిలుస్తుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ అన్నారు. స్థానిక పీలేరు పార్టీ కార్యాలయలో ఆయన మాట్లాడుతూ భూ బాధితులకు వారి భూమిని వెంటనే స్వాధీన పరచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీన విజయవాడలో నిర్వహించే భూ బాధితుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. రాజకీయ నాయకుల భూదాహానికి ఎంతోమంది పేదలు బలి అయ్యారని అన్నారు. 22 ను అడ్డం పెట్టుకొని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూములు, చుక్కల భూములు, అసైన్డ్ భూములు అన్యాక్రాంత మయ్యాయిని అన్నారు. కె.వి పల్లి మండలంలో నకిలీ స్టాంపులతో దూర ప్రాంతాల్లో ఉన్న వారి భూములను రాజకీయ పలుకుబడి కలిగిన వారు యదేచ్ఛగా తమ పేర్లతో రాయించుకున్న పరిస్థితి ఉందన్నారు అదేవిధంగా ఒక గ్రామంలో స్వాముల,దగ్గర నుంచి కొనుక్కోవలసిన భూముల సైతం ఎలాంటి లింకు డాక్యుమెంట్ లేకున్నా గత ప్రభుత్వంలో ఆన్లైన్ చేసుకుని పాస్ బుక్కులు తయారు చేసుకుని యదేచ్ఛగా అమ్మకాలు జరిగినటువంటి పరిస్థితి కూడా ఉందన్నారు ప్రభుత్వానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న వారే కరువయ్యారన్నారు. ఇప్పటివరకు భూ కబ్జాదారుల కోరలలో నుండి ప్రభుత్వం భూమి స్వాధీనం చేసుకుని ఎంతమంది లబ్ధిదారులకు అందజేసిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. భూబాధితులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక, ఎవరికి చెప్పినా సమస్య తీరక రాష్ట్రవ్యాప్తంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అటువంటి వారికి సిపిఐ అండగా నిలుస్తుందని అన్నారు ఈ నేపథ్యంలోనే ఈనెల 28వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సుకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి బాధితులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

సమస్యల పరిష్కర వేదిక ప్రజా దర్బార్

పీలేరు ఎమ్మెల్యే కిషోర్ వెల్లడి

విశాలాంధ్ర- పీలేరు : మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల దగ్గర నుండి వినతులను తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటలాడుతు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ప్రజాదర్బార్ లో ఇచ్చే ప్రతి అర్జీపై సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యే లు తక్షణమే పరిష్కరించేందుకు ఆయా శాఖలకు పంపించడమే కాకుండా ఆ సమస్యలను పరిష్కర దిశగా టీడీపీ ప్రభుత్వం చేస్తున్నదని తెలిపారు.

అవినీతి జరిగిందని నిరూపిస్తే ఏశిక్షకైనా సిద్ధం

: ఈవోబాలసుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: గొలగమూడిలో భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ఆలయంలో గత18 సంవత్సరాల్లో ఏ ఒక్కరూపాయి అవినీతి జరిగినట్లు నిరూపిస్తే తాను ఏ శిక్షకైనా సిద్ధమని ఆలయ కార్యనిర్వహణాధికారి బాల సుబ్రహ్మణ్యం సవాల్ విసిరారు. మంగళవారం గొలగమూడిలోని భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆలయంలో ఈవో బాలసుబ్రహ్మణ్యం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గత18 సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా జీతం తీసుకోకుండా శ్రీ వెంకయ్య స్వామి పై ఉన్న విశ్వాసంతో ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. తన 60 ఏళ్ల ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ప్రస్థానంలో ఎక్కడ్కెనా అవినీతి జరిగినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధంగా వున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనకు తానుగా ఇక్కడికి రాలేదని, హైకోర్టు ఆదేశాలమేరకుమాత్రమే తాను ఆశ్రమంలోపనిచేస్తున్నానన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ఉభయ దాతలు, భక్తుల సహాయసహకారాలతో వెంకయ్య స్వామి42వఆరాధన ఉత్సవాలనుఎంతో వైభవంగా నిర్వహించామన్నారు.ఆరాధన ఉత్సవాలకువిచ్చేసినవెంకయ్య స్వామి వారి కుటుంబ సభ్యులము అని చెప్పుకునే వారికి మర్యాదపూర్వకంగా దర్శనఏర్పాట్లుచేసిగౌరవించామన్నారు. తనపై, ఆలయంలో ఆరాధనోత్సవాలఏర్పాట్లపై వారుచేసినఆరోపణలుపూర్తిగా అవాస్తవాలుగా ఆయన కొట్టిపారేశారు. వారికి గౌరవంగా దర్శనం చేయించామని అయినా వారు దర్శనంచేయించ లేదని, మర్యాద ఇవ్వలేదని చెప్పడం సరికాదని న్యాయస్థానాలు కూడా%% స్వామివారి వారసులుగా ఎవరికిహక్కులు కల్పించలేదన్నారు. కుటుంబబంధాలుఅన్నివదిలేసిన వారే అవధూతలు అని, స్వామివారు పరమపదించిన సమయంలో ఈ కుటుంబ సభ్యులు అనేవారు ఎందుకు ఆయనవద్దకురాలేదని,సమాధిలో పెట్టే సమయంలో కూడా కుటుంబ సభ్యులుఎందుకు రాలేదనిప్రశ్నించారు.స్వామివారు.జీవంతో ఉన్న రోజుల్లో ఏనాడ్కెనా ఈ కుటుంబ సభ్యులు అని చెప్పుకునే వాళ్ళు కనీసం ఆయన గురించి పట్టించుకున్నారా? స్వామి వారి పరమపదించిన తరువాతభక్తులు, గొలగమూడి గ్రామస్తులుసమాధిలోస్వామివారిని పెట్టడం జరిగింది తప్ప కుటుంబ సభ్యులు ఎవ్వరూ రాలేదని చెప్పారు.నాగుల వెల్లటూరునువదిలేసి వచ్చిన స్వామివారినికనీసంపట్టించుకోని వాళ్ళు ఇప్పుడు కుటుంబ సభ్యులు అంటూ రావడం ఏమిటి అని ప్రశ్నించారు. అయినా వచ్చిన వారికి ఆలయంలో తగిన దర్శన ఏర్పాట్లు చేసినప్పటికీ చేయలేదని చెప్పడం ఏమిటన్నారు. ఆలయంలో అన్ని ఏర్పాట్లు భక్తులకు ఆరాధనోత్సవాల్లో కల్పిస్తే తాగేందుకు నీళ్లు లేవని, కాళు కాలిపోతున్నాయని, షెల్టర్లు లేవని చేసిన ఆరోపణలు అర్థరహితమన్నారు.ఉత్సవాలకు దాదాపుగా 2 లక్షల మంది వరకుభక్తులు విచ్చేశారని, వారికి ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. గొలగమూడి ఆశ్రమ పర్యవేక్షణ పూర్తిగా హైకోర్టు నియమించిన కమిటీద్వారానేజరుగుతుందని ఇందులోఇతరులకుఎటువంటి సంబంధం లేదన్నారు. గత 18 సంవత్సరాలుగా ఆశ్రమంలో సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని, మా కమిటీ చేస్తున్న సేవలను గుర్తించిన హైకోర్టు ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఆశ్రమఅభివృద్ధి విషయమై సమీక్షించిఇదేకమిటీనికొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తూ వస్తుందన్నారు. నేను ఆశ్రమ బాధ్యతలు తీసుకోకముందు ఆశ్రమఆస్తి7కోట్లు మాత్రమేనని ఇప్పుడు 18 సంవత్సరాలలో స్వామి వారి ఆశ్రమ ఆస్తి దాదాపుగా200కోట్లకుచేరిందన్నారు.అన్నదాన సత్రంలో ప్రతి ఏడాది పది లక్షల మంది భక్తులకుఉచితంగాఅన్నదానం చేస్తున్నామన్నారు.ఆశ్రమంలో నిర్వహించేవైద్యశాలలోఖరీద్కెన జ్కెపూర్ ఫుట్ పరికరాలను వికలాంగులకు ఉచితంగా అందిస్తున్నామన్నారు.నిరంతరం పేదలకు ఉచితంగా పలు రకాల మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆశ్రమ పాఠశాల ద్వారా పేద విద్యార్థులకు విద్యతో పాటు, హాస్టల్ వసతి కూడా కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు.స్వామిమీదఉన్నఅపారమైననమ్మకం,విశ్వాసంతో స్వామివారికి సేవ చేసుకుంటూ ఇక్కడ ఉంటున్నాం తప్ప... ఎటువంటి దురుద్దేశం లేదని ఆయన పునరుద్ఘాటించారు. ఎవరుఎన్ని విమర్శలు చేసినా అసత్య ఆరోపణలు చేసినా వెనుకా డకుండాశ్రీ వెంకయ్య స్వామి ఆలయాన్ని షిరిడి తరహాలో అభివృద్ధి చేయడమేనా ప్రధాన సంకల్పంగాఈవోబాలసుబ్రహ్మణ్యం స్పష్టంచేశారు.

ప్రభుత్వం సెజ్‌లలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రభుత్వంసెజ్ ల కోసం కేటాయించిన భూములలో పూర్తి స్థాయిలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కొడవలూరు మండలం బుద్దావారిపాలెం , చంద్రశేఖరపురం లోని ఇఫ్కో కిసాన్ సెజ్ భూములను పరిశీలించారు. ఇఫ్కో కార్యాలయంలో అధికారులతో సమావేశం అయ్యారు. సెజ్ భూములలో పరిశ్రమల ఏర్పాటు ,నీటి అవసరాలు, అనుమతులు, భూముల వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఈవో సుధాకర్ కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెజ్ భూములలో పెద్ద పెద్ద కంపెనీలు వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేసి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటుకు కృషి చేయాలి అన్నారు. పెద్ద పరిశ్రమలు వస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాస్టర్ ప్లాన్లు మార్పులు చేసుకోదలచినట్లయితే నూడా కు దరఖాస్తు చేయాలని సూచించారు. మార్పు చేసిన మాస్టర్ ప్లాన్ కు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని నుడా వి.సి కి తెలిపారు. సెజ్ భూములలో ఉపాధి హామీ ద్వారా చేపెట్టవలసిన పనులు వుంటే వెంటనే మంజూరు చేస్తామన్నారు. పరిశ్రమల కోసం మీధానికి కేటాయించిన భూములకు నీటి సమస్య ఉంటే పరిష్క రించాలని, ఏపీఐఐసీ అధికారులకు సూచించారు. పరిశ్రమలు సెజ్ భూముల విషయంలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, ఏపీఐఐసీ అధికారులు సమన్వయం చేసుకొని పరిష్కారించుకోవాలని కలెక్టర్ ఇఫ్కో అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శీనా నాయక్, ఏపీఐఐసీ డిప్యూటీ జడ్.యం, సురేష్ ఇఫ్కో సీఈఓ టి. సుధాకర్, సి ఎఫ్ ఓ పాండే, అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

షాపులను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర -కావలి: కావలి వైసిపికి చెందిన మాజీ కౌన్సిలర్ మరియు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కణముర్ల పూడి నారాయణ కు చెందినవిగా ఈ షాపులు నిర్మించిన స్థలం మున్సిపాలిటీకి సంబంధించినదని గుర్తించిన మున్సిపల్ అధికారులు తెల్లవారుజామున 5 గంటలకు పోలీసులు సహాయంతో తొలగించారు

నాయి బ్రాహ్మణ విద్యార్థులు

ప్రతిభా అవార్డుల స్కాలర్షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఉమ్మడి ప్రకాశం జిల్లా పేద నాయీబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థుల జిల్లా ప్రతిభ అవార్డులు ఉపకార వేతనానికి అప్లికేషన్ లు పెట్టుకోవాలని రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఉద్యోగ సంఘం కార్యదర్శి కరేటి వెంకటేశ్వర్లు తెలియజేయడం జరిగింది. కందుకూరు పట్టణంలో పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన నాయీబ్రాహ్మణ సేవాసంఘం,నాయీబ్రాహ్మణ వృత్తి ,కళాకారుల సంఘం, ఉద్యోగుల సంఘం ఆర్ యంపి-పియంపి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొని పాంప్లేట్ ను ఆవిష్కరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వల్లూరు కోటేశ్వరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంఘం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో తమవంతు చేయూత అందిస్తున్నామని ,ఈ కార్యక్రమానికి వల్లూరి కోటేశ్వరావు ఫ్యామిలీ తరఫున 5000 రూపాయలు ప్తకటించారు.అదేవిధంగా పట్టణానికి చెందిన రియల్టర్ గోనుగుంట వేణు 5116 రూపాయలు అందించారు అక్టోబర్ ఆరవ తేదీ ఆదివారం ఒంగోలులోని కాపుకళ్యాణ మండపంలో నిర్వహించే ప్రతిభా పురస్కారాలకు తమ యొక్క అప్లికేషన్లు ఒంగోలు నగరంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న శ్రీ రాఘవ బుక్ డిఫో నందు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు పిల్లుట్ల సుధాకర్ నాయీ బ్రాహ్మణ రాష్ట్ర వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు నిడమానూరు ఎలమంద రావు జిల్లా ఆర్ఎంపీ - పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు ద్రోణాదుల సింగయ్య కందుకూరు రిటైర్డ్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి మున్నంగి రాంబాబు,రాచపూడి శంకర్ కరేటి వెంకటేశ్వర్లు కరేటి రాంబాబు ,గోనుగుంట వేణు వల్లూరు సాంబయ్య జరుగుమల్లి మనోజ్ ,వెంకట ముని ప్రసాద్ గారు, కొచ్చర్ల మహేష్ కరేటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

మర్రిపాడు ఇసుక నిల్వ కేంద్రంలో పంపిణీ వివరాలు

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: జిల్లాలోని మర్రిపాడు ఇసుక నిల్వ కేంద్రంలో మంగళవారం 13 ఇసుక బుకింగ్ ఆర్డర్లు వచ్చినట్లు జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నిల్వకేంద్రంలో 97 మెట్రిక్ టన్నుల ఇసుకను వచ్చిన ఆర్డర్ల మేరకు సరఫరా చేయగా 28419 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇసుక పంపిణీకి సంబంధించి ఒక ఫిర్యాదు రాగా పరిష్కరించినట్లు ఆయన చెప్పారు. మర్రిపాడు తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటుచేసిన బుకింగ్ కేంద్రం ద్వారా మాత్రమే ఇసుక ఆర్డర్ బుక్ చేసుకుని ఇన్వాయిస్ కలిగినవాహనాలను మాత్రమే ఇసుక నిల్వ కేంద్రంలోకి అనుమతిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఒక మెట్రిక్ టన్ను ఇసుకను రూ.370/-కు స్టాక్‌యార్డులో అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇసుకకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 0861-2943569కుసంప్రదించాలని ఆయన కోరారు.

తుమ్మల దొడ్డి పెద్ద డ్రైనేజ్ కాలువ పారిశుద్ధ్యం

విశాలాంధ్ర-రాపూరు: టిడిపి మండల అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి చోరవతో రాపూరు టౌన్ 3 వ వార్డ్ తుమ్మల దొడ్డి వీధిలో గల పెద్ద డ్రైనేజ్, వర్షపు నీరు పోవు కాలువ క్లీన్ చేయించడం జరిగిందని రాపూరు మండల ఆర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షులు పఠాన్ నూరెనభి తెలియ జెసారు.రాపూరు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డికి 200 ఇళ్ళు గల తుమ్మల దొడ్డి స్థిర నివాసులు కృతజ్ఞతలు తెలుపారు. ఎంపీడీఓ ఏడుకొండలు మరియు రాపూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులతో మాట్లాడి తుమ్మల దొడ్డి కాలువలో చెత్త, బురద ను క్లీన్ చేయించినందుకు కృతజ్ఞతలు తెలియజెసారు. ఎన్నో సంవత్సరాలనుండి 32 వీధు ల వర్షపు నీళ్లు వెళ్ళేది ఒక్క తుమ్మ ల దొడ్డి కాలువ నుంచే అటువంటి కాలువ పూడికలు తీయించడం జరిగిందని ఆర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పఠాన్ నూరెనభి తెలియజేసారు.

అలుపెరుగని సంఘ సేవకుడు మాలకొండా రెడ్డి

విశాలాంధ్ర -కావలి: ఫలాపేక్ష లేకుండా అలుపెరుగని సంఘ సేవకుడు అని భరత ప్రబుత్వ క్షేత్ర ప్రచార అధికారి శ్రీ నాగ సాయి సూరి పేర్కొన్నారు . జాతీయ అంతరిక్ష దినోత్సవం సంధర్భంగా గూడూరులోని కళాశాల హాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రసార మంత్రిత్వ శాఖ క్షేత్ర ప్రచార విభాగం ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమం లో నాలుగు దశాబ్ధాల సంఘ సేవకుడు సామాజిక చైతన్య శీలి మాలకొండారెడ్డి ని ఘనం గా అభినందనలతో సత్కరించారు. నాగ సాయి సూరి మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానాన్ని విధ్యార్ధులు యువతకు అందిస్తూ కేంద్ర ప్రబుత్వ సంక్షేమ పధకాలపై వివిధ జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాలకొండ రెడ్డి పలువురికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమం లో నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి మహేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ గాయత్రి, నారయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కన్నన్ , జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ విధ్యార్ధులు పాల్గొన్నారు.

భాజపా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యశాల

విశాలాంధ్ర -కావలి: భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రధాని మోడీ చేతుల మీదుగా సెప్టెంబర్ 1 నుండి ప్రారంభం కానున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణాధ్యక్షుడు కుట్టు బోయిన బ్రహ్మానందం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ పోలింగ్ బూత్ పరిధిలో సభ్యత్వ నమోదు ప్రక్రియపై మంగళవారం జరిగిన శిక్షణలో కార్యకర్తలు, బూత్ అధ్యక్షులకు,పార్టీ శ్రేణులకు సూచన చేశారు. పట్టణంలోని ప్రతి బూత్ స్థాయిలో 200 మంది సభ్యత్వాలు చేయించాలనే లక్ష్యంతో కృషి చేయాలని తెలిపారు. సభ్యత్వాలు నమోదును మొబైల్ ఫోన్ ద్వారా 8800002024 నంబర్ కు మిస్ కాల్ ఇచ్చి నమోదు చేసుకోవచ్చని చెప్పారు. కావలి మున్సిపాలిటీ పరిధిలో ప్రతి కార్యకర్త విస్తృతంగా పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు విజయవంతం చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజాపా రాష్ట్ర సహకోశాధికారి కందుకూరు వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాక కమల, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింత రంగారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, కావలి అసెంబ్లీ కన్వీనర్ సీవిసీ సత్యం, సభ్యత్వ నమోదు సహ ప్రముఖ్ బెల్లంకొండ మాల్యాద్రి, జిల్లా ఉపాధ్యక్షులు పూనూరు మాధవి రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్ కుమార్, కూరాకుల సవింద్ర ,ఉపాధ్యక్షులు కోడూరు మురళి, పట్టణ కార్యదర్శి సుందరి శెట్టి సుజి పాల్గొన్నారు.

సొంత నిధులతో పొన్నగంటి వీధిలైట్లు ఏర్పాట్లు

విశాలాంధ్ర -కావలి: కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారి ఆశీస్సులతో ఆయనని ఆదర్శంగా తీసుకొని, కావలి మండలం కొత్తపల్లి గ్రామంలో పెదపవని, కొమ్మి రోడ్డులో నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారిలో వీధి దీపాలు లేకపోవడంలో చీకట్లో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలుగు యువత నాయకుడు పొన్నగంటి రవీంద్ర నాథ్ తన సొంత నిధులతో వీధి దీపాలు వేశాడు. అదేవిధంగా గ్రామంలో అక్కడక్కడ జనావసరాలు నిమిత్తం ప్రజలు విశ్రాంతి తీసుకునే దానికి వీలుగా బల్లలు ఏర్పాట్లు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పాముల బెడద

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పాములు బెడత్తోచున్నారు అల్లాడుతున్నారు. అంగన్వాడి కేంద్రం ప్రహరీ గోడ పగిలి రంధ్రాల్లో నుంచి పాములు అంగన్వాడి కేంద్రంలోకి చొరబడి చిన్నారులను అంగన్వాడీలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. అంతేకాకుండా చుట్టుపక్కల చెట్లు కాలువలు ఉండడంతో అంగన్వాడీలో చిన్నారులు ఆయాలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకు వెళ్లిన సమస్య పరిష్కారం కావడం లేదంటే ఆరోపణలు చేస్తున్నారు. చిన్నారులకు ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని స్థానికులు కోరుతున్నారు. అంతేకాకుండా అంగన్వాడీలకెళ్లే చిన్నారుల తల్లిదండ్రులు పాములు తిరిగే అంగన్వాడి కేంద్రాలకు తమ పిల్లలను ఎలా పంపాలని నిర్వహిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

శ్రీ విశ్వనాథ స్వామి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానం వద్ద సోమవారం సందర్భంగా కృష్ణాష్టమిని కూడా పురస్కరించుకొని విశ్వనాథ స్వామి వద్ద శ్రీకృష్ణుని కొలువుంచి విశేష పూజా కార్యక్రమాలు ఉట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వామి వారికి 64 రకాల ప్రసాదాలను నివేదనగా సమర్పించడం జరిగినది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా బొమ్మిరెడ్డి సుజాతమ్మ, యువరాణి, భవదీప్ వ్యవహరించారు. శ్రీకృష్ణుని వేషధారణలో నృత్య కళాకారిణి సుస్మిత నాట్యం అందరిని అలరించింది.

డేవిడ్ రాజ్ మృతదేహానికి నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎంఎల్ఏ గా పదవులు చేపట్టి వర్గీకరణ విషయం లో తన గళాన్ని వినిపించి ఎంఆర్ పిఎస్ ఉద్యమ ప్రస్థానంలో మొదటి నుండి ఇప్పటి వరకు తన వంతు సహాయ సహకారాలు అందించిన మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య మంద కృష్ణమాదిగ . వారితో పాటు నివాళి అర్పించిన మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల దేవదాసు మాదిగ. నివాళులర్పించారు

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు అప్తలజిస్ట్ బి. సాహితీ కంటి వైద్యలు పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దృష్టిలోపాలు ఉన్నాయో లేవో అని ప్రభుత్వం కంటి పరీక్షలు ఏర్పాటు చేసిందని అందులో భాగంగా ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు పరిశీలించారు. నేత్ర దాన పక్షోత్సవాలులో భాగంగా ఈ పరీక్షలు ప్రధానోపాధ్యాయులు నాయబ్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. దృష్టిలోపం గుర్తించిన విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులకు సెల్ ఫోన్లకు దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

పలు ప్రాంతాల్లో అన్నదానం

విశాలాంధ్ర - కావలి: సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్నంలోని బుడంగుంట గిరిజన కాలనీలో, అలాగే సర్వాయపాలెంలోని గిరిజన కాలనీలో గిరిజనులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగాపట్నం సురేంద్ర మాట్లాడుతూ కావలి పట్టణం జనతాపేట నివాసులు శ్రీమతి శారద బాశిరాజు జన్మదినం సందర్భంగా వారి కుమారులు, కోడళ్ళు మనవళ్ళు, కళ్యాణ్ చక్రవర్తి, మౌనిక,చూమన్ వర్మ,లిత్విక్ వర్మ, రాఘవేంద్ర రాజు,వందన సహకారంతో బుడంగుంట గిరిజన కాలనీలో 120 మంది గిరిజనులకు అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మరో దాత కావలి పట్టణం నివాసులు షేక్ మస్తాన్ - నాజుని దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు అఖిల్ సహకారంతో సర్వాయపాలెంలోని గిరిజనులకు అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద బాసిరాజు వారి కుటుంబ సభ్యులు, నిఖిల్, అంకయ్య, మమ్మల, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో తాగునీటి కష్టాలు తీరేనా

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలంలో ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడు తాగునీరు వస్తాయో ఎప్పుడు నిలిచిపోతాయో తెలియని పరిస్థితి గ్రామంలో నెలకొందని మహిళలు ఆరోపిస్తున్నారు. అదే విధంగా బద్దెవోలు పంచాయతీ పల్లిపాలెంలో తాగునీటి సమస్య ప్రజలను వెంటాడుతుంది. నెలకొకసారి తాగునీటి సమస్య వస్తుందని గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మహిళలు కోరుతున్నారు. గత కొద్ది నెలల క్రితం తాగునీటి సమస్య ఏర్పడితే పంచాయితీ కార్యదర్శి స్పందించి పైప్ లైన్ మార్చి పరిష్కారం చేశారు. మరల తాగునీటి కష్టాలు మొదలయ్యాయి అదేవిధంగా చెర్లోపల్లి గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది పైపులైన్ పగిలిపోయి ఎస్సీ ఎస్టీ కాలనీలకు తాగునీటి సరఫరా నిలిచిందని గ్రామ నాయకులు ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. సెప్టెంబర్ నెల వస్తున్న ఎండ తీవ్రత తగ్గక పోవడంతో ప్రజలు దాహార్తి తీర్చే క్రమంలో మంచినీటి సమస్య లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సోమశిల ఎస్సైగా నేడు అనూష బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - అనంతసాగరం : అనంతసాగరం మండలం సోమశిల ప్రాజెక్టు ఏరియా పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సుబ్బారావు విఆర్ కు బదిలీ అయినందున ఆయన స్థానంలో సీతారాంపురం మండలం ఎస్సై అనూష ను నీయమిస్తూ ఎస్పి కృష్ణ కాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం అనూష సోమశిల ఎస్సైగా నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు.

బార్&రెస్టారెంట్ కు జరిమానా

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : బార్ అండ్ రెస్టారెంట్ పై నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులు కొరడా ఝుళిపించారు.నెల్లూరు నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖ నిర్దేశించిన ప్రమాణాలను పాటించక, నిబంధనలు ఉల్లంఘించిన స్థానిక ఏ.సి సెంటర్ లోని పీకాక్ బార్&రెస్టారెంట్కు ఐదు వేల రూపాయల జరిమానా విధించారు. శానిటేషన్ అధికారులు మంగళవారం బార్ అండ్ రెస్టారెంట్లను పరిశీలించారు. బార్ ఎదురుగా ఉన్న డివైడర్లలో తాగి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్ బాటిళ్లను సిబ్బంది ఆధ్వర్యంలో తొలగించారు. మరోసారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను అధికారులు హెచ్చరించారు.

ఉత్పత్తి, పంపిణీని పెంచిన పిడిలైట్ రాఫ్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీపంలోని జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు ఈశాన్య కర్ణాటక మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడనుంది. పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ పూరి మాట్లాడుతూ , "ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ మార్కెట్లలో ప్రీమియం, ప్రత్యేక ఉత్పత్తులకు డిమాండ్ పరంగా స్థిరమైన పెరుగుదలను మేము గమనించామని, టైల్ మరియు స్టోన్ ఫిక్సింగ్ను ఆధునీకరించాలనే మా లక్ష్యంకు అనుగుణంగా మా జడ్చర్ల ప్రాజెక్ట్ ఉంది. వినియోగదారులకు మేలైన ఎడ్హెసివ్ పదార్థాలను అందించడం తయారీని మార్కెట్లకు చేరువ చేయడం మా లక్ష్యం.." అని అన్నారు. పిడిలైట్ ఇండస్ట్రీస్ యొక్క పర్యావరణ లక్ష్యాలకు అనుగుణంగా, ఈ సదుపాయం జీరో-వేస్ట్ ప్లాంట్గా పనిచేస్తుందని, 80% సౌరశక్తితో నడుస్తుంది, నిర్మాణ రసాయనాల రంగంలో పర్యావరణ అనుకూల తయారీకి కొత్త ప్రమాణాలను ఏర్పరుస్తుందని తెలిపారు. అధునాతన ఆటోమేషన్తో కూడిన ఈ ప్లాంట్ ఉత్పత్తిలో అధిక ఖచ్చితత్వం, స్థిరత్వం, నాణ్యత, సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది. దీని వ్యూహాత్మక స్థానం సరఫరా గొలుసు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని, ప్రత్యేకమైన, అధికనాణ్యత కలిగిన టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ను తీరుస్తుందని తెలిపారు. గ్రీన్ఫీల్డ్ ప్రాజెక్ట్గా, జడ్చర్ల కేంద్రం , పిడిలైట్ యొక్క దీర్ఘకాలిక వృద్ధి వ్యూహానికి అనుగుణంగా భవిష్యత్ విస్తరణకు విస్తృత అవకాశాలను అందిస్తుంది. 350 మందికి పైగా డీలర్లు, వినియోగదారులు హాజరైన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ సౌకర్యం అత్యాధునిక సాంకేతికత స్థిరమైన అభ్యాసాలను ప్రదర్శించింది.

వంద అడుగుల జాతీయ జెండాని

సందర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలోని అన్న క్యాంటీన్ ఎదురుగా ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండా స్థూపాన్ని మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సందర్శించారు. జాతీయ జెండా స్థూపం ప్రముఖుల చిత్రపటాలను కావలి నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా పనిచేసిన వారి చిత్రపటాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యే దాగుమటి వెంకటకృష్ణారెడ్డి ఒక మంచి పని చేశారని అన్నారు నెల్లూరి కి విజయవాడకి కొన్ని గుర్తింపులు ఎలా ఉన్నాయో అదేవిధంగా కావలి కి కూడా ఐ లవ్ కావలి గుర్తింపును ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఇంకా మరెన్నో మంచి పనులు విస్తృత పరిచి కావలి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దుర్గాబాబు,సిపిఐ కావలి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి బోస్, కే నరసింహారావు, చేవూరు కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు ఆక్రమిస్తే కఠిన చర్యలు: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: పాదచారులు, వాహన చోదకులకు అడ్డంకిగా మారి ట్రాఫిక్ అంతరాయాలకు కారణమవుతోన్న రోడ్డు ఆక్రమణలపై జరిమానాలతో కూడిన కఠిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం ఉదయం నగర వ్యాప్తంగా అన్ని ప్రధాన రోడ్లపై అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ కూడళ్లలోని ఐ ల్యాండ్ లను, డివైడర్లను పరిశీలించిన కమిషనర్, వాటికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి పచ్చదనం పెంచాలని సూచించారు. ఫుట్ పాత్ లపై ఎలాంటి వాణిజ్య, వ్యాపార సైన్ బోర్డులు పెట్టవద్దని దుకాణదారులకు తెలియజేసి వాటిని తొలగించారు. నగర వ్యాప్తంగా ఫుట్ పాత్ లను పరిశీలించి ఆక్రమణలపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని రోడ్లపై ఉన్న భవన నిర్మాణ సామాగ్రి ఆక్రమణలను తొలగించేలా యజమానులకు నోటీసుల ద్వారా తెలియజేయాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జరుగుతున్న పారిశుధ్య పనుల మానిటరింగ్ వ్యవస్థ పనితీరును కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి క్షేత్ర స్థాయిలోని సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బందితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును తనిఖీ చేసి వారికి కేటాయించిన లోకేషన్, ఇతర విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, శానిటేషన్ అధికారులు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూరల్ డిఎస్పీని పరామర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ప్రమాదంలో గాయపడిన రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావుని ఇంటికి వెళ్ళి పరామర్శించి, ధైర్య సాహసాలను మెచ్చుకొని, స్వయంగా ప్రశంసాపత్రం అందించి జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా పోలీసు యంత్రాంగం మీవెంటే ఉందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు .త్వరగా పూర్తిగా కోలుకొని, విధులు నిర్వహించాలని డీఎస్పీ శ్రీనివాసరావుకి ఎస్పీ మనోధైర్యం చెప్పారు. అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.

జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని శ్రీ లక్ష్మీ తిరుమల కళ్యాణ మండపంలో మంగళవారం మధ్యాహ్నం. వేళ్ళ శ్రీనివాసులు నాయుడు, రమణమ్మ మనమరాళ్ళు అక్షర, త్రినయినిల పుట్టినరోజు వేడుకలకు హాజరై, చిన్నారులను ఆశీర్వదించిన కందుకూరు శాసనసభ్యులు లిఇంటూరి నాగేశ్వర రావు, సౌజన్య దంపతులు.కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, ఇతర నాయకులు హాజరయ్యారు.

ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సూర్యప్రకాశ్ రెడ్డి స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల మర్యాదపూర్వకంగా సేవలు అందించడం, డిఎస్పి వాహనాన్ని ఢీ కొట్టి పరారైనా గంజాయి స్మగ్లర్లు డీసీ పల్లి వద్ద వెంబడించి నిందితున్ని పట్టుకున్నందుకు గానూ ఆయన సాహసానికి మెచ్చుకొన్న నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ స్థానిక ఎస్సై ఎం సూర్య ప్రకాష్ రెడ్డి ని అభినందించారు. అనంతరం నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం ఎస్పీ కృష్ణ కాంత్ చేతుల మీదుగా ఎస్సై సూర్య ప్రకాష్ రెడ్డి రివార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో నా సేవలను గుర్తించి ఇలాంటి ప్రశంసా పత్రాలను అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు . స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పిసి నారాయణ హెూమ్ గార్డ్ ప్రసాద్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. అనంతరం స్థానిక ఎస్సై సూర్య ప్రకాష్ రెడ్డిని మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఇతర పార్టీ నాయకులు, ప్రజలు, అభినందించారు.

పారిశ్రామికవాడను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు జిల్లా వెంకటాచలం లోని పారిశ్రామిక వాడలో హనీ ఇండస్ట్రీస్,అక్షయ పాత్ర, కాకుటూరు లోని హెూజారే రెడీమేడ్ క్లస్టర్ను కలెక్టర్ ఒ.ఆనంద్ మంగళవారం పరిశీలించారు. అక్షయపాత్ర ద్వారా అన్నకాంటీన్లకు, మధ్యాహ్నం భోజనం సరఫరా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెడీమేడ్ గార్మెంట్ క్లస్టర్లో మొక్కలు నాటారు. క్లస్టర్ ద్వారా గార్మెంట్స్ తయారు చేస్తూ ఉపాది పొందుతున్న మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ పర్యటనలో జిఎండిఐసి సుధాకర్, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్మేనేజర్సురేష్, ఇండస్ట్రియలిస్టకొట్టే రామ్మూర్తి, వసంతలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

హుస్సేన్ కుంట ఎవరిది ?

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణంలోని సర్వేనెంబర్ 1137లో ఉన్న హుస్సేన్ కుంట ఏ శాఖకు చెందింది? గత వందల సంవత్సరాల నుంచి పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తున్న హుస్సేనుకుంట కట్టను భూ దూరక్రమాదారులు యదేచ్ఛగా ఆక్రమిస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ గ్రామపంచాయతీ అధికారులు పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఓ వర్గానికి సంబంధించిన సమాధులను సైతం జెసిబి లతో పెకిలించి ధ్వంసం చేసి దర్జాగా కుంటకట్ట స్థలాన్ని కొందరు వారి పొలాల్లో కలుపుకున్నారని వాపోతున్నారు. కుంటపై భాగాన ఉన్న పొలాలకు చెందిన యజమానులు కుంట కాలువ పూడ్చి తమ పొలాలకు నూతన దారిని ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ దురాక్రమణ పై ప్రజలు ఆరోపిస్తున్నారు కొండపై కురిసిన నీరు ఈ కాలువ ద్వారా హుస్సేన్ కుంటకు చేరుతుంది తద్వారా కుంటలు పుష్కలంగా నీరు చేరుతుంది ఈ కాలువను పూడ్చివేస్తే భూగర్భ జలాలు ఎండిపోయి పట్టణ ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ముఖ్యంగా గ్రామపంచాయతీకి సంబంధించిన తాగునీరు సరఫరా చేసే బోర్లు కూడా ఈ కుంట దిగువ భాగంలో ఉండడం గమనార్హం సరైన వర్షాలు పడకపోవడంతో కుంటలో అంతంత మాత్రం నీరు నిలిచి ఉంది రాబోయే వేసవి కాలం దృశ్య ఏర్పడే నీటి ఎద్దడి పై ప్రజలు భయాందోళన వ్యక్తపరుస్తున్నారు గతంలో రెవెన్యూ అధికారులు హుస్సేన్ కుంట కాలువను పరిశీలించి తీసిన కట్టను యధావిధిగా నిర్మించినప్పటికీ మరో మారు కట్టను తొలగించి కాల్వను పూడ్చి అదే కట్టపై రెండు దారులను ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు హుస్సేన్ కుంట కాలువను పరిశీలించి అన్యాక్రాంతమైన కట్టను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు